EENADU

## క్విజ్ పోటీలో డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఉమారాణి

**అవనిగడ్డ, న్యూస్‌టుడే:** ఈ నెల 7న విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ, తృతీయ స్థానాలు సాధించినట్లు ప్రిన్సిపల్ ఉమారాణి తెలిపారు. బాలాజీ, ప్రసన్నకుమార్, జోగేశ్వరరావు బృందం ప్రథమ బహుమతిని, భానుప్రకాష్, మనీష్, అంకమ్మరావు తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. మూడు జిల్లాల నుంచి 22 ప్రభుత్వ/ప్రైవేటు కళాశాలల నుంచి సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

ANDHRA JYOTHI

## డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



గెలుపొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఉషారాణి, అధ్యాపకులు

**అవనిగడ్డ, ఫిబ్రవరి 10 :** ఈ నెల 7వ తేదీన విజయవాడలో జరిగిన వివిధ పోటీల్లో అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు క్విజ్ పోటీల్లో ప్రథమ, తృతీయ బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి. ఉమారాణి తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాలాజీ, ప్రసన్నకుమార్, ఎస్.జోగేశ్వరరావులు ప్రథమ బహుమతి, ఎం. భానుప్రకాష్, సీహెచ్. మనీష, జి. అంకమ్మరావులు తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. విజేత విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు కళాశాల సాంస్కృతిక విభాగానికి చెందిన డాక్టర్ కె.వి. శాంతకుమారి, ఏ. భానుప్రసాద్, కళాశాల అకడమిక్ అడ్వైజర్ రంగారావులు అభినందనలు తెలిపారు.

'క్విజ్' పోటీలో జిల్లా ప్రథమ బహుమతి.

07/02/2020.

Scanned with CamScanner